క్లుప్తంగా

పాఠశాల అభివృద్ధిపై సమీక్ష

ఆదిలాబాద్‌రూరల్: మహిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని యాపలగూడ ఎంపీపీఎస్ పాఠశాలలో వివిధ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులకు, ఎస్ఎంసీలు పాఠశాల అభివృద్ధిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ సెక్టోరియల్ ఆఫీసర్లు సుజాత ఖాన్, నారాయణ, నర్సయ్య, డీసీపీయూ పీవో స్వామి, మహిత ప్రోగ్రాం మేనేజర్ శ్రీకాంత్ రావు, సర్పంచ్‌లు, ఎస్ఎంసీ చైర్మన్‌లు, వైస్ చైర్మన్‌లు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

ఇంద్రవెల్లి: గ్రామాల అభివృద్ధే బీఆర్ఎస్ ధ్యేయమని పీఏసీఎస్ చైర్మన్ మారుతి డోంగ్రె అన్నారు. ఇంద్రవెల్లి నుంచి అందునాయక్‌తండా వరకు రూ. 28 లక్షలతో కొనసాగుతున్న రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ అంజద్, వైస్ ఎంపీపీ గోపాల్‌సింగ్, కోవ రాజేశ్వర్, సుఫీయన్, కొరెంగా సుంకట్‌రావ్, దేవ్‌పూజే మారుతి పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

తలమడుగు: పశువైద్య శిబిరాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశుసంవర్ధక శాఖ జేడీ కిషన్, జెడ్పీటీసీ గోక గణేశ్ రెడ్డి సూచించారు. శనివారం మండలంలో అర్లి గ్రామంలో పశువైద్య శిబిరం నిర్వహించారు. గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి, పశువులకు గర్భకోశ చికిత్సలు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కిష్టన్న, పశువైద్యాధికారి దూద్‌రాం, రుద్రం, ఎంపీటీసీ రమేష్‌రెడ్డి, సిబ్బంది స్వామి, సౌమ్య, వినోద్, ఆశన్న పాల్గొన్నారు.

రైతులకు అండగా ఉండాలి

బోథ్: బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించబడిన రుక్మాన్‌సింగ్ రైతులకు అండగా ఉండాలని అంతర్జాతీయ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ సలహాదారులు, తుల సుభాష్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు తుల అరుణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ సురేందర్, ఆత్మ చైర్మన్ సుభాష్, డైరెక్టర్ మడావి భీంరావ్, వైస్ ఎంపీపీ లింబాజీ, సత్యనారాయణ, యూత్ అధ్యక్షుడు మేడిచెల్మ ప్రవీణ్, భీంరావ్ పాటిల్, నరేష్, రాథోడ్ రవి పాల్గొన్నారు.

క్రీడా పోటీలు ప్రారంభం



పోటీలు ప్రారంభిస్తున్న ఎంపీపీ శ్రీనివాస్

బోథ్: మండలంలోని పొచ్చెర గ్రామంలో హనుమాన్‌రెడ్డి యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను శనివారం ఎంపీపీ తుల శ్రీనివాస్, నేరడిగొండ జెడ్పీటీసీ అనిల్ జాదవ్‌లు ప్రారంభించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. పట్నాపూర్‌లో బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి సాకటి దశరథ్, బార్ అసోసియేషన్ కార్యదర్శి పంద్రం శంకర్, ఏఎస్సై ఖైసర్ వాలీబాల్ పోటీలు ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

పరామర్శ

ఇంద్రవెల్లి: మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయుడు అనిల్ రాథోడ్ ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో చికిత్సలు పొంది ఇంటికి వచ్చాడు. కాగా రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరీబాయి అనిల్ రాథోడ్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ అంజద్, టీఆర్ఎస్ నాయకులు మర్సుకోల తిరుపతి, సుఫీయన్ పాల్గొన్నారు.

తాంసి: మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ యువజన నాయకుడు రజనీకాంత్‌ను నేరడిగొండ జెడ్పీటీసీ అనిల్‌జాదవ్ శనివారం పరామర్శించారు. గత వారం రోజుల క్రితం గుండెపోటుకు గురై ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చాడు. ఆయనను పరామర్శి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తాంసి జెడ్పీటీసీ రాజు, సర్పంచ్ కృష్ణ, అరుణ్, తిరుమల్ గౌడ్, శ్రీనివాస్ ఉన్నారు.

'హమారా ప్రసాద్‌పై పీడీయాక్ట్ పెట్టాలి'



ఫిర్యాదు చేస్తున్న నాయకులు

కైలాస్‌నగర్: అంబేద్కర్‌ను అవమానించేలా వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్ అనే వ్యక్తిపై పీడీయాక్ట్ నమోదు చేయాలని దళిత, గిరిజన, మైనార్టీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం వన్‌టౌన్ సీఐ సత్యనారాయణను కలిసి ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో శాలికి రావ్, బాబా సాహెబ్, రత్నజాడే ప్రజ్ఞా కుమార్, రాంచందర్, గుల్షన్ బన్‌సోడే, సందీప్ దండ్గే, శోభ పాల్గొన్నారు.

పంచతత్వం.. ఆరోగ్యమంత్రం

- అందుబాటులోకి ఆక్యుప్రెషర్ పార్కు
- రూ.7లక్షలతో ఏర్పాటు
- రాష్ట్రంలోనే రెండోది



పార్కులో ఏర్పాటు చేసిన విగ్రహం



గాంధీపార్కులో ఏర్పాటు చేసిన పంచతత్వ ఆక్యుప్రెషర్ పార్కు



ఆక్యుప్రెషర్ వాకింగ్ ట్రాక్

కైలాస్‌నగర్: ఆహ్లాదకర వాతావరణంతో పాటు ఆరోగ్యాన్ని పంచేందుకు మరో పార్కు ఆదిలాబాద్ పట్టణ ప్రజలకు అందుబాటులోకి రానుంది. రోజువారీగా సాగే మార్నింగ్ వాక్‌కు భిన్నంగా ప్రత్యేక థీమ్‌తో సరికొత్త వసతులతో సిద్ధమవుతోంది. తక్కువ దూరం నడిచినా.. ఎక్కువ దూరం నడిచిన అనుభూతి కల్పించడం, ఆరోగ్యాన్ని పంచేలా పంచతత్వ ఆక్యుప్రెషర్ పార్కును సిద్ధం చేస్తున్నారు. సాధారణ పార్కులకు భిన్నంగా పంచభూతాల స్ఫూర్తితో ఆదిలాబాద్ మున్సిపల్ ఆధ్వర్యంలో దీన్ని తీర్చిదిద్దారు. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలోనే రెండోదిగా జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కులో ఏర్పాటు చేసిన ఈపార్కు త్వరలోనే అందుబాటులోకి రానుంది.

రూ.7లక్షల వ్యయంతో..

పట్టణ ప్రజలకు ఆరోగ్యాన్ని పంచాలనే ఉద్దేశంతో ఆదిలాబాద్ పట్టణంలోని గాంధీ పార్కులో అర ఎకరం స్థలంలో రూ.7లక్షల వ్యయంతో సాధారణ పార్కులకు భిన్నంగా పంచతత్వ ఆక్యుప్రెషర్ పార్కు ఏర్పాటు చేశారు. 12 ఎంఎం, 4 ఎంఎం కంకర, నల్లరేగడి మట్టి, ఇసుక రేణువులు, గుళకరాళ్లు, నీటితో కూడిన వాకింగ్ ట్రాక్‌ను సిద్ధం చేశారు. ఈట్రాక్‌పై చెప్పులు లేకుండా నడవడం ద్వారా అన్ని అవయవాలకు రక్త ప్రసరణ జరిగి నాడులు ఉత్తేజమవుతాయని వైద్యులు చెబుతున్నారు. పంచతత్వ పార్కులో తక్కువ దూరం నడిచినా.. ఎక్కువ దూరం నడిచిన అనుభూతి కలుగడంతో పాటు ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడుతుంది. వాకింగ్ ట్రాక్‌తో ఆకట్టుకునే ల్యాన్‌ను సిద్ధం చేశారు. అలాగే ఆరోగ్యాన్ని పంచేందుకు ఉపయోగపడే వివిధ రకాల మొక్కలను నాటారు. ఇలా ఆహ్లాదంతో పాటు ఆరోగ్యాన్ని పంచేలా ఈపార్కును ఆకర్షనీయంగా తీర్చిదిద్దారు.

ప్రజలకు అందుబాటులోకి తెస్తాం

ఆదిలాబాద్ పట్టణ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఉపయోగపడాలనే ఉద్దేశంతో పంచతత్వ పార్కును ఏర్పాటు చేశాం. వాకింగ్ ట్రాక్‌తో పాటు అన్ని వసతులతో దీన్ని తీర్చిదిద్దాం. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలోనే ఇది రెండో ఆక్యుప్రెషర్ పార్కు. మరో పది, పదిహేను రోజుల్లోగా దీన్ని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు తోడ్పడే వాకింగ్ ట్రాక్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

అరుణ్‌కుమార్, మున్సిపల్ ఏఈ

పోడు భూములకు పట్టాలివ్వాలి



మాట్లాడుతున్న నాయకులు

ఆదిలాబాద్‌అర్బన్: గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములు పట్టాలివ్వాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు జగన్ సింగ్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పోడు భూములకు పట్టాల పేరుతో కుట్రలు పన్నుతుందన్నారు. అటవీ హక్కుల చట్టాన్ని నీరుగార్చే విధంగా సీఎం కేసీఆర్ ప్రసంగం ఉందన్నారు. సమావేశంలో కుమ్ర అశోక్, మెస్రం శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌అర్బన్: పోడు భూములకు ప్రభుత్వం కల్పిస్తున్న హక్కు రాజ్యాంగ హక్కు అని, సీఎం కేసీఆర్ బిక్ష కాదని కాంగ్రెస్ అధికార ప్రతినిధి పసుల చంటి ప్రకటనలో అన్నారు. అసెంబ్లీలో సీఎం కేసీఆర్ చేసిన ప్రకటన అహంకార పూరితంగా ఉందన్నారు. గిరిజనులకు సీఎం కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అడవిపై ఆధారపడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను అడవి నుంచి గెంటివేయడానికి కేసీఆర్ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు.

ఆదివాసీలకు అన్యాయం

బేల: అన్ని కులాలను ఎస్టీలో కలిపితే ఆది వాసీలకు అన్యాయం జరుగుతుందని ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షుడు ఆడ శంకర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఆదివాసీల ఉనికి లేకుండా సీఎం కేసీఆర్ చేస్తున్నారని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. లక్ష మంది ఆదివాసీలతో ప్రగతిభవన్ ముట్టడిస్తామని హెచ్చరించారు. సమావేశంలో తుడుందెబ్బ మండల అధ్యక్షుడు సిడాం నందకుమార్, నాయకులు ఆత్రం ఫక్రు, ఉయిక ఇస్రు, గోవింద్‌రావు, పాల్గొన్నారు.

బోథ్: పోడు హక్కులు ప్రభుత్వ బిక్ష కాదని, రాజ్యాంగ హక్కు అని కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతి నిధి పసుల చంటి అన్నారు. శనివారం ఆయన మట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అసెంబ్లీలో అహంకారపూరితంగా మాట్లాడారని, ఆదివాసీలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

'ఆదివాసీలకు అండగా ఉంటా'



గిరిజనులతో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

ఆదిలాబాద్‌రూరల్: ఆదివాసీలకు అండగా ఉంటానని బీజేపీ నాయకుడు కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కొలాంగూడ గ్రామంలో పర్యటించారు. గ్రామానికి వచ్చినా ఆయనకు ఆదివాసీలు ఘన స్వాగతం పలికారు. ఎవరైనా ఆదివాసీల జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఆదివా సీలపై ఎమ్మెల్యే జోగు రామన్న చిన్నచూపు చూస్తున్నారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను సైతం విస్మరించారని ఆరోపించారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు, పింఛన్లు, అనేక సంక్షేమ పథకాలు గిరిజనుల దరిచేరడం లేదన్నారు. ఆదివాసీలను పోలీసులు, అటవీ అధికారులు వేధిస్తున్నారన్నారని కొలాం హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కొడప సోనేరావు అన్నారు. సమావేశంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగర్కర్ శంకర్, శేషరావు, రాము, బాపురావు, పురుషోత్తం, బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ పుంద్రు రవి, కిరణ్ రెడ్డి, సంతోష్ రెడ్డి, రాజు, కిష్టారెడ్డి, రిషి, కడదారపు దేవిదాస్, సంజయ్, సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

బోదకాలు నివారణకు చర్యలు



రక్త నమూనాలు సేకరిస్తున్న వైద్య సిబ్బంది

బేల: బోదకాలు ముందస్తు నివారణకు చర్యలు తీసుకుంటున్నామని సైద్‌పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి స్వామి అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని చప్రాలలో వైద్య, ఆరోగ్యశాఖ బృందం ఇంటింటా తిరుగుతూ ప్రజల రక్త నామునాల సేకరణ చేపట్టారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు సువర్ణ, రమ, హెల్త్ అసిస్టెంట్ ప్రకాష్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

జైనథ్: బోదకాల వ్యాధితో బాధపడుతున్న వారిని గుర్తించి, సరైన చికిత్స అందించాలనే ఉద్దేశంతో సర్వే నిర్వహిస్తున్నట్లు జైనథ్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ నైనత తెలిపారు. శుక్రవారం రాత్రి మండల కేంద్రంలో వైద్య సిబ్బందితో కలిసి ఇంటింటా తిరుగుతూ.. సర్వే చేపట్టారు. బోదకాల లక్షణాలతో బాధపడుతున్న వారి నుంచి రక్త నమూనాలను సేకరించారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా నివారణ అధికారి శ్రీధర్, కుష్టు నివారణ అధికారి శ్రీకాంత్, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఆర్థిక సాయం

బోథ్: మండలంలోని గుర్రాలతండా గ్రామానికి చెందిన రమేష్ అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధడుతున్నాడు. దీంతో స్నేహితులు నేస్తం వెల్ఫేర్ సొసైటీ ద్వారా ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో శివరాణి, సరళ, సంఘపాల్, రవిరాజ్, ప్రవీణ్, ఖలీల్, శ్రీధర్, జైపాల్ రెడ్డి, గంగాధర్ పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపన

బోథ్: మండలంలోని కుమారి గ్రామంలోని శివుడి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జెడ్పీటీసీ అనిల్ జాదవ్ పూజలు చేశారు. కార్యక్రమంలో కమలాకర్, రమణ, శ్రీనివాస్, నరేష్ దాస్, నానాక్ సింగ్, దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎస్సైకి సన్మానం

నేరడిగొండ: ఎస్సై సాయన్నను మండల వడ్డెర సంఘం నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బొంతకులు శ్రీనివాస్, బొదాసు చిన్న నర్సింలు. బొదాసు శంకర్, చిన్నయ్య, ఎర్రన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గ్రామ కమిటీ ఎన్నిక

బోథ్: మండలంలోని కౌఠ గ్రామంలో నేతకాని మహార్ సంఘం కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కాంబ్లే శేఖర్, ఉపాధ్యక్షుడిగా పాటిల్ చరణ్ దాస్, ప్రధాన కార్యదర్శిగా మునేశ్వర్, సుదర్శన్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భీంరావ్, యశ్వంత్ రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు గణిత ఒలింపియాడ్

కై లాస్‌నగర్: ఆదిలాబాద్ గణిత మేధావి సర్దార్ ధర్మేందర్ సింగ్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం ఖల్సా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో గణిత, శాస్త్రరంగాలపై ఒలింపియాడ్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. 6నుంచి 10వ తరగతి విద్యార్థులకు స్థానిక ధర్మ విద్యాలయ పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. వివరాలకు ప్రశాంత్ 9347 58268, 80741 74986 సంప్రదించాలన్నారు.

బాలల చట్టాలపై అవగాహన

బోథ్: మండలంలోని పొచ్చెర క్రాస్‌రోడ్డు వద్ద ఓ ప్రైవేటు పాఠశాలలో బాలల పరిరక్షణా సమితి, లైట్ ఫర్ బ్లైండ్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం బాలల చట్టాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా బాలల చట్టాలను వివరించారు. కార్యక్రమంలో జిల్లా బాలల పర్యవేక్షణ అధికారి రాజేంద్ర ప్రసాద్, బాలల సంక్షేమ సభ్యులు స్వదేశ్, సామాల దశరథ్, స్వర్ణలత, స్మిత, పసుల చంటి, విద్యార్థులు పాల్గొన్నారు.

'ముందస్తు అరెస్ట్ సరికాదు'

ఇంద్రవెల్లి: వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో తలపెట్టిన అసెంబ్లీ ముట్టడికి వెళ్లనీయకుండా పోలీసులు ముందస్తు అరెస్ట్ చేయడం సరికాదని వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు జల్పేట్ గోవింద్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వడ్డెరలను ఎస్టీలో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో జల్పేట్ మారుతి, దేవకతే ఎల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

'నియోజకవర్గ అభివృద్ధిలో ఎమ్మెల్యే విఫలం'

బోథ్: బోథ్ నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని బోథ్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సల్ల రవి ఆరోపించారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ఫైర్‌స్టేషన్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కోర్టుకు భవన నిర్మాణం ఏర్పాటు చేయడంలో ఎమ్మెల్యే బాపురావు విఫలమయ్యారని అన్నారు. హామీలు అమలు చేయడం లేదని మండిపడ్డారు.

మానసిక ఒత్తిడికి దూరంగా ఉండాలి

ఆదిలాబాద్‌టౌన్: విద్యార్థులలో మానసిక ఒత్తిడికి దూరంగా ఉండాలని మానసిక నిపుణులు ఓం ప్రకాష్ అన్నారు. జిల్లాలోని ఎంఈవోలు, వైద్యాధికారులతో డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లల్లో మానసిక ఒత్తిడి తగ్గించి పరీక్షలకు సన్నద్ధత అయ్యే విధానాల గురించి వివరించారు. కార్యక్రమంలో అదనపు డీఎంహెచ్‌వో శ్రీకాంత్, అధికారి ఎం శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో క్షయ నివారణ సర్వే



సర్వే నిర్వహిస్తున్న సభ్యులు

తాంసి: జాతీయ క్షయవ్యాధి నివారణలో భాగంగా భీంపూర్ మండలంలోని పలు గిరిజన గ్రామాల్లో ఐసీఎంఆర్ బృందం సభ్యులు శనివారం సర్వే నిర్వహించారు. మార్కగూడ, బెల్సరిరాంపూర్, వడ్గాం, ధనోరా గ్రామాల్లో ఐసీఎంఆర్ నుంచి వచ్చిన రిసెర్చ్ అసిస్టెంట్లు శిరీష, జయశ్రీ, అపర్ణ ఆయా గ్రామాల్లో పర్యటించారు. క్షయ వ్యాధిగ్రస్తులతో మాట్లాడి ప్రస్తుతం వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట సూపర్‌వైజర్ గంగాధర్, ఆరోగ్య విస్తరణ అధికారి జ్ఞానేశ్వర్, సర్పంచ్ కృష్ణ, సంతోష్, వైద్య సిబ్బంది లచ్చుబాయ్, లక్ష్మి, ఆయా గ్రామాల ఆశ కార్యకర్తలు ఉన్నారు.

అటెన్షన్ ప్లీజ్.. నిరుపయోగంగా కంప్యూటర్లు



తలమడుగు: మండలంలోని భరంపూర్ జెడ్పీ పాఠశాలలో కంప్యూటర్లు నిరుపయోగంగా మారాయి. దీంతో సాంకేతిక విద్య విద్యార్థులకు అందడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కంప్యూటర్లను వినియోగంలోకి తీసుకురావాలని విద్యార్థులు కోరుతున్నారు.

సంబంధిత అధికారి: నారాయణ, ఎంఈవో, **ఫోన్:** 94934 33739

'రాజీతోనే కేసులు పరిష్కారం'



మాట్లాడుతున్న జడ్జి దుర్గారాణి



లోక్ అదాలత్ నిర్వహిస్తున్న జడ్జి హుస్సేన్

ఉట్నూర్‌రూరల్: రాజీతోనే కేసులు సులువుగా పరిష్కారం అవుతాయని ఉట్నూర్ సివిల్ జడ్జి దుర్గారాణి అన్నారు. శనివారం సివిల్ కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్, న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఎన్నో ఏళ్ల నుంచి కోర్టులలో పెండింగ్ ఉన్న కేసులను పరిష్కారించడానికి లోక్ అదాలత్ ఉపయోగపడుతుందన్నారు. కోర్టుల చుట్టూ తిరిగే కక్షిదారులు రాజీపడడం ఉత్తమమన్నారు. అనంతరం చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉట్నూర్ బార్ అసోషియేషన్ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

బోథ్: మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టులో శనివారం లోక్ అదాలత్ నిర్వహించారు. రాజీమార్గం ద్వారా 28, నేరం ఒప్పుకోవడం ద్వారా 93, బ్యాంకు అదాలత్ ద్వారా 12,30,000లను రికవరీ చేసినట్లు జడ్జి హుస్సేన్ తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కార్యదర్శి పంద్రం శంకర్, న్యాయవాదులు సుభాష్, పంద్రం శంకర్, ఆడెపు హరీష్, కుమ్మరి విజయ్, సీఐ కిరణ్, ఎస్సై రవీందర్ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి



పూజలు చేస్తున్న లోక భూమారెడ్డి

తలమడుగు: ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన వేంకటేశ్వర ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని మాజీ పాడి పరిశ్రమ చైర్మన్ లోక భూమారెడ్డి, నేరడిగొండ జెడ్పీటీసీ అనిల్ జాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని వేంకటేశ్వర ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయంలో యజ్ఞం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 41 ఏళ్లుగా ఆలయంలో పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వాలు ఆలయాల అభివృద్ధిని పట్టించుకోలేదని ఆరోపించారు. ఆలయంలో పూజలు చేయడం సంతోషంగా ఉందన్నారు.

కబడ్డీ పోటీలు ప్రారంభం..

ఆలయ ఆవరణంలో కబడ్డీ పోటీలను శనివారం లోక భూమారెడ్డి, నేరడిగొండ జెడ్పీటీసీ అనిల్ జాదవ్, బోథ్ ఎమ్మెల్యే తనయుడు విశ్వజిత్ నాయక్, సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి ప్రారంభించారు. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, రత్నకర్‌రెడ్డి, వీడీసీ చైర్మన్ తిరుపతి రెడ్డి, శ్రీకాంత్, అశోక్, ఎంపీటీసీ చంటి, అసం రవీందర్ పాల్గొన్నారు.

సఖీ సేవలపై అవగాహన

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ పట్టణం టీచర్స్‌కాలనీలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో శనివారం సఖీ సేవలపై అవగాహన కల్పించారు. న్యాయ సలహాలు, కౌన్సిలింగ్, పోలీస్ సాయం, బాధితులకు ఆశ్రయం వంటి సేవల గురించి విద్యార్థులకు వివరించారు. చిన్నారులు, మహిళలు, యువతులను వేధిస్తే 181, 1098, 100కు డయల్ చేయాలన్నారు. కార్యక్రమంలో సఖీ లీగల్ కౌన్సిలర్ సంఘమిత్ర, నాగమణి, పాఠశాల హెచ్ఎం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఫుడ్ ఫెస్టివల్



వంటకాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు



ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభిస్తున్న సర్పంచ్

ఆదిలాబాద్‌అర్బన్: పుస్తకాలతో కుస్తీ పట్టే విద్యార్థులు ఘుమఘుమలాడే వంటలకాలతో సందడి చేశారు. స్వయంగా తయారు చేసిన వంటకాలతో స్టాల్స్ ఏర్పాటు చేసి ఔరా అనిపించారు. శనివారం జిల్లా కేంద్రంలోని సరస్వతీ నగర్ జెడ్పీహెచ్ఎస్ (బాలికలు) పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ మేళా ఉత్సాహంగా సాగింది. ముందుగా ప్రధానోపాధ్యాయురాలు మంజుల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆహారంలోని పోషకాలను తెలియజేయడానికి ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆమె తెలిపారు. రకరకాల వంటలు తయారు చేసి ప్రదర్శనలో ఉంచారు. తోటి విద్యార్థులు వాటిని కొనుగోలు చేసి రుచి చూశారు.

తాంసి: భీంపూర్ మండలంలోని పిప్పల్‌కోటి ప్రభుత్వ పాఠశాలలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన వంటకాలను ప్రదర్శించారు. ఫుడ్ ఫెస్టివల్‌తో పాఠశాలలో సందడి వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో సర్పంచ్ కేమ కల్యాణి, పాఠశాల హెచ్ఎం నగేశ్, ఉపాధ్యాయులు సంతోష్, నవీన్ పాల్గొన్నారు.